RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక : 52 | మంగళవారం 2. 6. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

**విలేకరులు కావలెను**

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

**9182328292**



## ప్రజా సమస్యల పరిష్కారమే బీసీ పొలిటికల్ జెఏసి ఎజెండా

### జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా మహేందర్ నాయుడు నియామకం



**వనపర్తి , జూన్ 1,(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఎజెండాగా భావించి బీసీ పొలిటికల్ జేఏసీ ముందుకు సాగుతుందని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు.సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు కార్యక్రమంలో మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామానికి చెందిన బి.మహేందర్ నాయుడును బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా రాచాల నియమించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నేడు మదనపురం మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా మహేందర్ నాయుడు ముందుండి ప్రజల పక్షాన పోరాటం సాగిస్తున్నాడని, ఆయన సేవలు ఒక మండలానికి పరిమితం కాకుండా జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా నియమిస్తున్నట్లు తెలిపారు. గత దశాబ్ద కాలంగా బీసీ పొలిటికల్ జేఏసీ నిర్వహిస్తున్న అనేక ఉద్యమాలలో మహేందర్ నాయుడు చురుకైన పాత్ర పోషించాడని అన్నారు.గొప్ప పోరాట పటిమ కలిగిన నాయకుడు వర్కింగ్ ప్రెసిడెంటుగా ఉంటే బీసీ పొలిటికల్ జేఏసీ మరింత బలపడుతుందనే నమ్మకంతో ఈ పదవి ఇవ్వడం జరిగిందన్నారు.నేటినుంచి జిల్లాలోని అన్ని మండల కమిటీలు నాయకులు మహేందర్ నాయుడు నాయకత్వంలో మరింత చురుకుగా పాలు పంచుకుంటూ ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. గత దశాబ్ద కాలంగా బీసీ పొలిటికల్ జేఏసీకి ఏ విధంగా సహకరించారో మహేందర్ నాయుడుకు కూడా అదేవిధంగా ప్రోత్సహించి వెన్ను తట్టి నిలవాలని ప్రజలకు, బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులకు, మీడియాకు విజ్ఞప్తి చేశారు. అన్ని ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి ప్రతిపక్ష పాత్ర పోషించడమే కాకుండా రాష్ట్రస్థాయిలో అవినీతికి పాల్పడుతున్న అధికారుల భరతం పట్టడంలో కూడా ముందు నిలుస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ నాయకులు బాలవర్ధన్, రాములు, కురుమూర్తి, ఉదయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### భైంసాలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**నిర్మల్ - భైంసా: జూన్ 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మహిళల ఆర్థిక,సామాజిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. భైంసా పట్టణంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి--ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమొల్ల దత్తాత్రి,కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ,మహిళా సంఘాల సభ్యులు,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ విస్తరణ అధికారులు బాధ్యతల స్వీకరణ

**పెద్దపల్లి :జూన్,1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**





పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పాలకుర్తి మండల వ్యవసాయ శాఖలో ఇద్దరు నూతన వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) బదిలీపై వచ్చి సోమవారం విధుల్లో చేరి బాధ్యతలు స్వీకరించారు.గత కొంతకాలంగా ఏఈఓగా సేవలందిస్తున్న బి. శశిధర్ బదిలీపై ముత్తారం మండలంలోని మైదాబండ క్లస్టర్‌కు వెళ్లగా, ఆయన స్థానంలో మానేల సువర్ణరేఖ నూతన ఏఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఆమె పాలకుర్తి రైతు వేదిక, ఎలకలపల్లి క్లస్టర్ పరిధిలో విధులు నిర్వహించనున్నారు. అదేవిధంగా, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసిన ఎం. యోజన స్థానంలో రెగ్యులర్ ఏఈఓగా కుమ్మం శ్రీకాంత్ నియమితులయ్యారు. ఆయన పుట్నూర్, జయ్యారం రైతు వేదిక క్లస్టర్ల పరిధిలో ఏఈఓగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన అధికారులు సంయుక్తంగా మాట్లాడుతూ, పాలకుర్తి మండల రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందించే పంట నమోదు, రైతు భరోసా, రైతు బీమా, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు తదితర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సకాలంలో, పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యాలయ పని వేళల్లో రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ నూతన అధికారులకు స్వాగతం పలికి, వారి సేవలు రైతులకు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.సంప్రదింపు వివరాలు:మానేల సువర్ణరేఖ (ఏఈఓ) 7569945212 కుమ్మం శ్రీకాంత్ (ఏఈఓ) 7569940336 వ్యవసాయ శాఖ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## పంట నష్ట బాధితులను ఆదుకోవాలి..



**రాయికల్: జూన్ 01(తెలంగాణ వాణి):**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో అగ్నిప్రమాదానికి గురి అయిన పామాయిల్ తోటను సోమవారం రోజున మాజీ మంత్రి బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి,మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పరిశీలించారు.జీవన్ రెడ్డి అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ జిల్లాలో చాలా గ్రామాలలో పామాయిల్ తోటలు అగ్నిప్రమాదానికి గురి అవుతున్నాయి అని,రెవెన్యూ శాఖ మరియు ఆర్టికల్చర్ శాఖ వారు నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదించాలి,పామాయిల్ రైతులకు నష్టపరిహారంగా ఆర్థిక సహాయంతో పాటు వారికి డ్రిప్ సిస్టం రీస్టోర్ కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు వివిధ హోదాలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ నర్సరీలో నాణ్యమైన మొక్కలు సిద్ధం చేయాలి

- ప్రభుత్వ భూముల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలి
- సుల్తానాబాద్, ఎలిగేడు మండలాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి: జూన్, 1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అవసరమైన నాణ్యమైన మొక్కలను సిద్ధం చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సుల్తానాబాద్ మండలంలోని రెబ్బల్ దేవ్‌పల్లి ఆయిల్ పామ్ ప్రైమరీ, సెకండరీ నర్సరీలను, ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్‌పల్లి ప్రభుత్వ భూములను, నిర్మాణానికి సిద్ధంగా ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు.రెబ్బల్ దేవ్‌పల్లి



గ్రామంలో 48 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆయిల్ పామ్ నర్సరీని పరిశీలించిన కలెక్టర్, రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన మేర రైతులకు నాణ్యమైన మొక్కలను సరఫరా చేయాలని సూచించారు. గత సంవత్సరం 40 వేల మొక్కలను ఇతర జిల్లాలకు సరఫరా చేసినట్లు, వాటిని తిరిగి తీసుకువస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం 20 వేల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలపగా, 1,000 ఎకరాలకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం ర్యాకల్ దేవ్‌పల్లి పరిధిలోని ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్, మండలంలోని ప్రభుత్వ భూములకు సంబంధించిన సంపూర్ణ వివరాలను సిద్ధం చేసి సమర్పించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో హార్టికల్చర్ అధికారులు ఎస్. మహేష్, జ్యోతి, తిరుమల ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశ్ కళ్యాణ్‌కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే నెలలో 1.07 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి

### ఆర్ఎఫ్‌సీఎల్ యూనిట్ హెడ్ ఎస్.కె. జిందాల్.

**పెద్దపల్లి: జూన్,1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) యూనిట్ హెడ్ ఎస్.కె. జిందాల్ మే-2026 నెలకు సంబంధించిన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు.
ఆర్ఎఫ్‌సీఎల్ అనేది నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్), ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ (ఈఐఎల్), ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎఫ్‌సీఐఎల్) ప్రమోటర్లుగా ఏర్పాటైన జాయింట్ వెంచర్ సంస్థ. ఇందులో ఎన్ఎఫ్ఎల్, ఈఐఎల్ సంస్థలకు చెరో 26 శాతం వాటా ఉండగా, ఎఫ్‌సీఐఎల్‌కు 11 శాతం, తెలంగాణ ప్రభుత్వానికి 11 శాతం వాటా ఉంది. ప్రస్తుతం ప్లాంట్‌లో ఉత్పత్తి అవుతున్న నిమ్ కోటెడ్ యూరియాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు,




ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.మే-2026 నెలలో ప్లాంట్ మొత్తం 1,07,883.45 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి చేసినట్లు వెల్లడించారు. ఇందులో 64,299.15 మెట్రిక్ టన్నులు తెలంగాణకు, 8,175.15 మెట్రిక్ టన్నులు ఆంధ్రప్రదేశ్‌కు, 11,305.26 మెట్రిక్ టన్నులు కర్ణాటకకు, 7,900.47 మెట్రిక్ టన్నులు తమిళనాడుకు, 8,291.07 మెట్రిక్ టన్నులు మహారాష్ట్రకు, 7,912.35 మెట్రిక్ టన్నులు ఛత్తీస్‌గఢ్‌కు సరఫరా చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా యూనిట్ హెడ్ ఎస్.కె. జిందాల్ మాట్లాడుతూ, మే నెలలో 1,07,883.45 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని విజయవంతంగా సాధించడంలో కీలక పాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులను అభినందించారు. అలాగే సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర, జిల్లా అధికారులతో పాటు కేంద్ర ఎరువులు రసాయనాల మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్ఎఫ్‌సీఎల్ భవిష్యత్తులో కూడా దేశ వ్యవసాయ రంగ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన ఎరువుల ఉత్పత్తి, సరఫరాలో తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### - ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి: జూన్, 01(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన జి. లక్ష్మీ తాను నాగారంలో కిరాయికి వింటూ కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని,



తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం అప్పన్న పేట గ్రామానికి చెందిన పద్మ ప్రస్తుతం తనకు రేషన్ దుకాణం ద్వారా సాధారణ కోట మాత్రమే లభిస్తుందని ఒంటరి మహిళలకు ప్రభుత్వం నిబంధనలు ప్రకారం నెలకు 35 కిలోల బియ్యం కార్డు కింద మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పెద్దపల్లి కు రాస్తూ విచారణ జరిపి అంత్యోదయ కార్డు అర్హత మేరకు మంజూరు చేయాలని అన్నారు.సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె గ్రామానికి చెందిన గంధం రాములు గ్రామంలోని హౌస్ నెంబర్ 5-54, లో నివాస గృహంలో ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ప్రహరీ గోడను అక్రమంగా కూల్చేసారని దీనివల్ల 3,50,000 నష్టం జరిగిందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీల్లో మెరిసిన సంగారెడ్డి మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులు

### అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్,

**పటాన్ చెరు, జూన్ 1, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
నేటి తరం యువతకు స్ఫూర్తిని అందించేలా అంతర్జాతీయ పోటీల్లో సంగారెడ్డి జిల్లాకు చెందిన మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ క్రీడాకారులు అద్భుతమైన ప్రదర్శన అందించి, భారతదేశ గొప్పతనాన్ని అంతర్జాతీయ వేదికపై గర్వపడేలా చేయడం అభినందనీయమని పటాన్ చెరు శాసన సభ్యులు, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ ప్యాట్రాన్ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత నెల 23, 24వ తేదీలలో శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ మీట్ లో భారత దేశం తరపున సంగారెడ్డి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కు చెందిన 14 మంది క్రీడాకారులు



(35 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల లోపు) వివిధ క్రీడా పోటీలలో పాల్గొన్నారు. మొత్తం 52 పతకాలు సాధించగా, వీటిలో బంగారు పతకాలు 27, వెండి పతకాలు 11, కంచు పతకాలు 4 ఉన్నాయి. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. గత 20 సంవత్సరాలుగా తమ క్రీడా పోటీలకు సంపూర్ణ సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 80, 90 ఏళ్ల వృద్ధాప్యంలోను అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని అభినందించారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని పథకాలు సాధించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఫహీం ఇక్బాల్, ప్రధాన కార్యదర్శి శామ్యూల్, ఉపాధ్యక్షులు బాలయ్య, నరేందర్ రెడ్డి, భాస్కరరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్లోర, సభ్యులు కరుణాకర్ రావు, మల్లయ్య గౌడ్, నిర్మల, అనసూయ, సరోజినీ, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

- మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్ లోడింగ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల: జూన్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా ధర్మపురి మండలం జైన, దొంతపూర్ గ్రామాల్లో బీర్పూర్ మండల కేంద్రం, తుంగూరు గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.
ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు



తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## హై కోర్టు ఆదేశాలు అమలు చేయండి

### పేట లెక్చరర్ల విజ్ఞప్తి

**పటాన్ చెరు/ పెద్ద శంకరం పేట, జూన్ 1, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
హై కోర్టు ఆదేశాల మేరకు జూనియర్ లెక్చరర్ల ఇంక్రిమెంట్ వెంటనే మంజూరి చేయాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లు ప్రిన్సిపాల్ శ్రీమతి శోభా రాణి కి ఒక వినతి పత్రం అందజేశారు. గౌరవ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు అనుసరించి 2023 జూనియర్ లెక్చరర్ల 2 వ, 3 వ వార్షిక గ్రేడ్ ఇంక్రిమెంట్ లను సప్లిమెంటరీ బిల్ ద్వారా మంజూరు చేయాలని వారు సోమ వారం నాడు అందజేసిన వినతి పత్రం



లో వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ కి వారు ధన్య వాదాలు తెలిపారు.



## త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలి

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల:- జూన్ 01(తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.

## తెలంగాణ ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి.

**మంత్రి పొన్నం ప్రభాకర్.**



**హుస్నాబాద్ జూన్ 01 (తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జనసేన నేత ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా గతంలో వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తరువాతే హైదరాబాదులో నవ నిర్మాణ సభ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ మాట్లాడిన వ్యక్తి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సభ నిర్వహించడం అభ్యంతరకరమని అన్నారు.తెలంగాణ ప్రజలపై విషం కక్కుతూ కోనసీమ కొబ్బరి చెట్లు తెలంగాణ ప్రజల కనుచూపుతోనే ఎండిపోతున్నాయంటూ చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం మానేశానని చెప్పిన పవన్ కళ్యాణ్ ఆ వ్యాఖ్యలకు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ బిజెపి జెండాను అమలు చేస్తున్నారని, తెలంగాణలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నవనిర్మాణ సభను గుజరాత్,ఉత్తర ప్రదేశ్,మధ్యప్రదేశ్ వంటి బిజెపి పాలిత రాష్ట్రాలలో కాకుండా తెలంగాణలో ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన సందర్భంగా అక్కడి సమస్యలపై దృష్టి పెట్టాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పోర్టుల అంశం పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, నిరుద్యోగం వంటి అంశాలపై ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి నిలదీశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి తెలంగాణ బిడ్డ పండగ లాగా జరుపుకుంటుందని పేర్కొన్నారు. తెలంగాణ కోసం పోరాడిన అమరుల ఉద్యమకారులను గుర్తించి గౌరవించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. హీరోగా పవన్ కళ్యాణ్ ను అభిమా నిస్తామని, కానీ తెలంగాణ అస్తిత్వం ఆత్మగౌరాన్ని దెబ్బతీసే రాజకీయ వ్యాఖ్యలు మాత్రం సహించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ??కరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.

## సరస్వతి పుత్రుడు వివేక్

- **జేఈఈ అడ్వాన్స్‌డ్-- 2026 లో ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించిన వివేక్**
- **ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో మరోసారి జిల్లాకు కీర్తి తెచ్చిన ప్రతిభావంతుడు**



**వేములవాడ జూన్ 01 (తెలంగాణ వాణి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమా జీపేట గ్రామానికి చెందిన గాజుల వివేక్ దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిష్ఠాత్మక జేఈఈ అడ్వాన్సుడ్ -- 2026 పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించాడు.ఓబీసీ కేటగిరీలో 136వ ర్యాంక్ దక్కించుకొని జిల్లా ప్రజల ప్రశంసలు అందు కుంటున్నాడు.ఐఐటీల్లో ప్రవేశానికి నిర్వహించే ఈ అత్యంత పోటీ పరీక్షలో వివేక్ సాధించిన ర్యాంక్‌తో ప్రముఖ ఐఐటీల్లో సీటు పొందే అవకాశాలు మెరుగయ్యాయి. ఇప్పటికే జెఈఈ మేయి న్-2026లో 99.84 పర్సంటైల్ సాధించి తన ప్రతిభను చాటుకున్న వివేక్ తాజాగా అడ్వాన్స్‌డ్‌లోనూ రాణించి మరోసారి తన సత్తా నిరూపించాడు. సాధారణ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన గాజుల వివేక్ తల్లిదండ్రులు గాజుల శ్రీనివాస్ - లావణ్య, కుటుంబ ఆర్థిక పరిస్థితులు పరిమితం గా ఉన్నప్పటికీ విద్యనే లక్ష్యంగా చేసుకొని కష్టపడి చదివిన వివేక్ విజయగాథ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.తండ్రి శ్రీనివాస్ సిరిసిల్లలో డిప్లొమా విద్య పూర్తి చేసి అనంతరం హైదరాబాదులో బీటెక్ అభ్యసించి భారతీయ రైల్వే శాఖలో ఉద్యోగం సంపాదిం చారు.గత రెండు దశాబ్దాలు గా రైల్వే ఎలక్ట్రిషన్ విభాగం లో సీనియర్ సెక్షన్ ఇంజనీ యర్ గాసేవలందిస్తూ ప్రస్తుత హైదరాబాద్లో విజిలెన్స్ విభాగంలో చీఫ్ విజిలెన్స్ ఇన్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహి స్తున్నారు,తల్లి లావణ్య గృహిణిగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్నారు, తల్లిదండ్రులు ప్రోత్సాహం, క్రమశిక్షణతో కూడిన మార్గదర్శకత్వం వివేక్ విద్యాభ్యాసం హైదరాబాద్ లోని ప్రముఖ విద్యాసంస్థల్లో సాగింది.పదో తరగతిలో సీబీఎస్ఈ విధానంలో 97.5 శాతం మార్కులు, ఇంటర్మీడి యట్‌లో 99 శాతం మార్కు లు సాధించి విద్యా ప్రస్థానం లో వరుస విజయాలను నమోదు చేశాడు.రాష్ట్ర స్థాయి ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష ఈఏపీసెట్‌లో 138వ ర్యాంక్ సాధించడం ద్వారా తన ప్రతిభను మరోసారి చాటుకున్నాడు.జాతీయ స్థాయిలో నిర్వహించే జేఈఈ మెయిన్ పరీక్షకు దేశవ్యాప్తం గా లక్షలాది మంది విద్యార్థు లు హాజరుకాగా,వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబ రిచిన కొద్ది మందికే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అవకాశం లభిస్తుంది.అలాంటి కఠిన పోటీ మధ్య వివేక్ ఆల్ ఇండియా 850వ ర్యాంక్ సాధించడం విశేషమని విద్యావేత్తలు పేర్కొంటున్నా రు.ఈ సందర్భంగా గాజుల వివేక్ మాట్లాడుతూ,నిరంతర కృషి,క్రమశిక్షణతో కూడిన ప్రణాళికాబద్ధమైన చదువే విజయానికి కారణం. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ఎంతో దోహదపడింది.భవిష్యత్తులో అత్యుత్తమ సాంకేతిక నిపుణుడిగా దేశానికి సేవ చేయాలన్నదే నా లక్ష్యం అని తెలిపారు.వివేక్ విజయంపై జిల్లా ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు,విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపి జిల్లా నుంచి జాతీయ స్థాయిలో మరో విద్యార్థి ప్రతిభ చాటుకోవడం గర్వకారణ మని పేర్కొన్నారు.

## సిఎం ఆసిఫాబాద్ టూర్ సందర్బంగా బి ఆర్ ఎస్ నేతల ముందస్తు అరెస్ట్



**మందమర్రి జూన్ 01 (తెలంగాణ వాణి విలేకరి)**
ఆసిఫాబాద్ జిల్లా పర్య టన లొ భాగంగా సోమ వారం ఆసిఫాబాద్ కు సి ఎం రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా మందమర్రి పట్టణ బి ఆర్ ఎస్, బి ఆర్ ఎస్ వి, బి ఆర్ ఎస్ వై విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ సి ఎం రేవంత్ రెడ్డి కి బిఆర్ఎస్ నాయకుల మీద అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడంలో ఉన్న శ్రద్ధ, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ,420 హామీల డిక్లరేషన్ లపై లేదని అన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయక వైఫల్యా లను కప్పిపుచ్చుకోవడా నికే అక్రమ అరెస్టులతో రేవంత్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తుందని అన్నారు.ప్రజల దృష్టిని మళ్లించడానికి విపక్షాలపై కక్ష్య సాధింపులు పోలీస్ వ్యవస్థను రాజకీయ అవసరాలకు వాడుకో వడం ఆపాలని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.అరెస్ట్ అయిన వారిలో ఏల్పుల రవీందర్, లౌడం రాజు కుమార్, ఎండి ఫిరోజ్, సది, తోట సురేందర్, దాసరి నవీన్, సీపెల్లి సాగర్, మాసు వెంకటేష్, అందే శ్రీకాంత్,ఎం డి పాష ఉన్నారు.

# నూతన పార్కుల ఏర్పాటుతో ఆరోగ్యం- ఆహ్లాదం

- **పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**
- **24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు.**

**పటాన్ చెరు, జూన్ 1, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
అమీన్పూర్, పటాన్ చెరు సర్కిళ్ల పరిధిలోని డివిజన్లలో 24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల అయ్యాయని.. ప్రతి పార్కుని ప్రజల కోసం ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమ వారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ ఫేజ్ 2 కాలనీ పార్కు, హుడా కాలనీ పార్కు 2 కాలనీలలో ఒక కోటి 40 లక్షల రూపాయలతో చేపట్టనున్న పార్కుల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భ



ంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో నూతన పార్కుల ఏర్పాటు ద్వారా ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదానికి దోహదపడు తుందని తెలిపారు . పార్కులు పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణంలో నడక, వ్యాయామం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయని అన్నారు. పార్కుల అభివృద్ధితో పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటుతో పాటు ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు పార్కులను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం తహసిల్దార్ సరస్వతి, పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషన్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, డి ఈ కృష్ణవేణి, యు బి డి మేనేజర్ విక్రమ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన బోధనకు గీతం ప్రోత్సాహం

**పటాన్ చెరు. జూన్ 1, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
నాణ్యమైన విద్యా బోధనకు గీతం యూనివర్శిటీ అన్ని వేళల ప్రోత్సాహం అందిస్తుందని గీతం ఉప కుల పతి డీ వి రావు అన్నారు. సోమవారం నాడు ఫిజిక్స్ అధ్యాపకుల శిక్షణ ప్రారంభోత్సవంలో గీతం అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు స్వాగత ఉపన్యాసం చేశారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను నాణ్యమైన శిక్షణతో ప్రోత్సహించి, ఆ రంగాన్ని అభివృద్ధి చేయాలనే విద్యాపరమైన బాధ్యతగానే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు స్పష్టీకరించారు. 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల వృత్తి వికాస కార్యక్రమం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులో సోమ వారం లాంఛనంగా ప్రారంభమైంది. ఇండియన్ ఫిజిక్స్ అసోసి యేషన్ (ఐపీఏ) విశాఖపట్నం విభాగం సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, భౌతి కశాస్త్ర రంగంలోని ప్రముఖ నిపుణుల నుంచి అధునాతన భావనలు, ఆచరణాత్మక అనువర్తనాలను నేర్చుకోవడానికి లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు రోజుల కార్యక్రమ స్వరూపాన్ని గీతం విశిష్ట ఆచార్యుడు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా వివరిస్తూ, ఉదయం సైద్ధాంతిక చర్చలు, భోజనానంతరం ఆచరణాత్మక శిక్షణ ఉండేలా ఈ



కార్యక్రమాలను రూపొందిం చామని తెలిపారు. పలువురు విద్యా నిపుణులు తమ జ్ఞానం, అను భవాలను పంచుకుంటారని చెప్పారు.గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంత రామకృష్ణ మాట్లాడుతూ, భౌతికశాస్త్రం అత్యంత ఆకర్షణీ యమైన విషయాలలో ఒకటని, అంతిమ జ్ఞానానికి పునాదిగా అభివర్ణిం చారు. సైన్స్ ఆర్థిక విజయానికి దారితీయదనే (టెకీల వలె బాగా సంపాదించలేము) సాధారణ అపోహను ప్రస్తావిస్తూ, శాస్త్రీయ జ్ఞానం ద్వారా ఆర్థిక విలువను సృష్టించడంలో పేటెంట్ చట్టాలు, ఆవిష్కరణలు, ఉత్పత్తి అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత ఆయన వివరించారు. విద్యార్థులు సైన్స్ విద్యను ఆర్థికంగా అర్థవంతంగా మార్చాల్సిన అవసరాన్ని ఆయన ఉద్ఘాటించారు. అనంతరం, ఇందులో పాల్గొంటున్న వారిలో ఉత్సుకతను రేకెత్తించేందుకు, శాస్త్రీయ ఆవిష్కరణలో ముడిపడి ఉన్న ఆచరణాత్మక సమస్యలు, పారిశ్రామిక అనువర్తనాలు, ఆర్థిక విలువను ప్రదర్శిస్తూ, 'విద్యుదయస్కాంతత్వం: కొన్ని నిజ జీవిత అనువర్తనాలు' అనే అంశంపై ఆయన తొలి సాంకేతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో అందుబాటులో ఉన్న విద్య, పరిశోధనా సౌకర్యాలను డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా పరిచయం చేశారు. ముఖ్యంగా, అంతర్విభాగ పరిశోధనకు కేంద్రంగా పనిచేసే మల్టీడిసిప్లినరీ యూనిట్ రీసెర్చ్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ (వీఖ=×) ల్యాబ్స్ ను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. గీతం హైదరాబాదు ప్రాంగణంలోని అధునాతన ప్రయోగశాలలను సందర్శించాలని ఈ శిక్షణలో పాల్గొంటున్న వారందరినీ ఆయన ఆహ్వానించారు. ఐఐటీ మద్రాసు భౌతికశాస్త్ర విభాగం నుంచి పదవీ విరమణ చేసిన ఆచార్య నటరాజన్, గీతం విశిష్ట ఆచార్యుడు, సెంటర్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ కు చెందిన ప్రొఫెసర్ జి.రవికుమార్ తన అనుభవాన్ని పంచుకున్నారు. మంగళవారం (రెండవ రోజున) ఐఐఎస్సీ బెంగళూరు భౌతికశాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ ఆచార్య విభోర్ సింగ్, భాభా అణు పరిశోధనా సంస్థ (బార్క్) పూర్వ శాస్త్రవేత్త జి.ఏ.రామారావు ఉపన్యసించనున్నారు. మరో రెండు రోజుల పాటు కొనసాగనున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేస్తున్నారు.

# ఇసుక దందాలో డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే పదవికి రాజీనామా చేస్తా

- **అకాల వర్షాలకు నష్టపోయిన వారికి పరిహారం**
- **తడిసిన ధాన్యం, మక్కజొన్నలు కొనుగోలు చేస్తాం**
- **రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మారం జూన్ 01 (తెలంగాణ వాణి)**
ఇసుక దందాలో తాను డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో కురిసిన ఆకాల వర్షాలకు జరిగిన నష్టాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తనపై ఏలాంటి ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వకాలంలో జోరుగా ఇసుక దందాసాగిందని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని నేరేళ్ల గ్రామం నుంచి మానేరు ఇసుకను రోజు వందల లారీల్లో రవాణ చేసే వారని మంత్రి అన్నారు. అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న క్రమంలో పలువురు లారీల కింద పడి మరణించారని మంత్రి అడ్లూరి గుర్తు చేశారు. నేరేళ్ల దళితులు అక్రమ ఇసుక రవాణపై అందోళన చేస్తే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులపై థర్డ డిగ్రీ ఉపయోగించిందని మంత్రి అడ్లూరిగుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దళితులపై జరిగిన దాడులపై మాట్లాడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గంలో ఇసుక దందాలో తనకు వాట ఉందనడం దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉందని మంత్రి అన్నారు.



ఇప్పటికైనా ఇసుక దందాలో తాను డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధమన్నారు. మాజీ మంత్రి కొప్పుల నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మంత్రి అడ్లూరి హితవు పిలికారు. రైతన్నలు ఫికర్ మత్కారో తడిసినవడ్లు మక్క జొన్నలు కొనుగోలు చేస్తాంధర్మారం మండలంలో ఆదివారం కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యం, మక్కజొన్నలు కొనుగోలు చేస్తామని మంత్రి అడ్లూరి అన్నారు. రైతులు ఎవ్వరు అందోళన చెందవద్దని మంత్రి కోరారు. ఆకాల వర్షానికి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వ పరంగా అదుకుంటామని మంత్రి తెలిపారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జూన్ : 01 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో నమోదయ్యే ప్రజా ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం అధికారుల ప్రాధాన్య కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పెన్షన్లు, ఉపాధి హామీ పనులు, భూభారతి సమస్యలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 85 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వీటిపై తక్షణ చర్యలు తీసుకుని, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును 30 రోజుల్లోపు పరిష్కరించాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికలను సమయానికి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.పదేపదే ఒకే



సమస్యపై ఫిర్యాదులు రావడం నివారించేందుకు శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని, అప్పీల్ కేసులను రెండు నుంచి మూడు రోజుల్లోనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం నిర్వహించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ అమలు

**ఈనెల 30 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, జూన్ : 01 ( తెలంగాణ వాణి ప్రతినిధి)**



శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి జూన్ ఒకటి నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ మేరకు స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## ఎం.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**రాజపేట జూన్: 1(తెలంగాణ వాణి విలేకరి)**
మండల కేంద్రంలోని భసంతాపురం గ్రామంలో కట్కూరి బాలనర్సయ్య తండ్రి బాలయ్య మరణించినందున వారి కుటుంబానికి ఎం.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం 50 బియ్యం అందజేశారు.అందులో ఎంబీఆర్, పౌండేషన్ చైర్మన్ మెండు భాస్కర్ రెడ్డి ,అధ్యక్షుడు గంధమల్ల బాలకృష్ణ మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,వెంకటేష్, బాలనర్సయ్య, రామకోటి, బిక్షపతి శ్రీను, ఉపేందర్ రెడ్డి రాజిరెడ్డి రవి కుమార్ రమేష్ సురేష్ మహేష్ సాయి రెడ్డి శ్రీను వినయ్ శివరామకృష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతోనే బంగారు భవిష్యత్తు

**డీసీసీ అధ్యక్షురాలు దేవి ప్రసన్న**



**కొత్తగూడెం, జూన్ 01 (తెలంగాణ వాణి)**

విద్యతోనే బంగారు భవిష్యత్తు సాధ్యమని, నాణ్యమైన విద్య అందించే ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని బర్లీ ఫీట్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ స్టార్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒక తరాన్ని తీర్చిదిద్దేది బడి అని, పిల్లల కళ్లలో కనిపించే కలలకు రెక్కలు తొడిగేది విద్య అని పేర్కొన్నారు. గొప్ప సంకల్పంతో ఈ స్కూల్‌ను స్థాపించిన యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. పుస్తకాలతో పాటు విలువలు, సంస్కారం, నైతికత నేర్పే బడులు సమాజానికి అవసరమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్య అందించే ప్రైవేటు విద్యాసంస్థలను ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ విధానమని స్పష్టం చేశారు. ఈ స్కూల్ నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, కలెక్టర్లు తయారై కొత్తగూడెం పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. పిల్లల చదువుకు పేదరికం అడ్డంకి కాకూడదని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందాలన్నదే తమ లక్ష్యమని, ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు తమ పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, కార్పొరేటర్ రావి రాంబాబు, సింగారి హరిహరన్, దాసరి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు సత్యనారాయణ సింగ్, స్కూల్ కరస్పాండెంట్ రమేష్, నాగమణి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ వేడుకలకు సింగరేణి భారీ ఏర్పాట్లు

**ముఖ్య అతిథిగా సీఎండీ డా. బుద్ద ప్రకాష్ జ్యోతి**

**గోడపత్రికను ఆవిష్కరించిన జీఎం కవితా నాయుడు**



**కొత్తగూడెం సింగరేణి, జూన్ 01 ( తెలంగాణ వాణి)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సింగరేణి కాలరీస్ కంపెనీ కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనుంది. ఇందులో భాగంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జూన్ 2న జరిగే ప్రధాన వేడుకల వివరాలతో కూడిన గోడపత్రికను సోమవారం జనరల్ మేనేజర్ కవితా నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 137 ఏళ్ల చరిత్ర గల సింగరేణి సంస్థ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వేడుకలకు సంస్థ సీఎండీ డా. బుద్ధ ప్రకాష్ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం 7.30 గంటలకు సింగరేణి ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రకాశం స్టేడియం నుండి అమరవీరుల స్తూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించి అమరులకు నివాళులు అర్పిస్తారు. ఉదయం 9.15 గంటలకు సీఎండీ స్టేడియంలో పతాక ఆవిష్కరణ చేసి, ఎస్ అండ్ పీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం సీఎండీ సందేశం, ఉత్తమ ఉద్యోగుల సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. సాయంత్రం 6 గంటలకు స్టేడియం నుండి అమరవీరుల స్తూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాల్లో సీతాప్రసాద్ బృందం క్లాసికల్ డాన్స్, సాయి చరణ్, సత్యభామ స్వాతి, నజీరుద్దీన్, రజని బృందంతో సినీ మ్యూజికల్ నైట్, జబర్దస్త్ ఫేమ్ సద్దాం, బిందాస్ భాస్కర్, పులి టీమ్ కామెడీ షో ఉంటాయి. ప్రముఖ యాంకర్ జోర్దార్ వెన్నెల వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారు. సింగరేణీయులు, కొత్తగూడెం పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీఎం కవితా నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జీఎం కే.అజయ్ కుమార్, డీజీఎం కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, సీనియర్ పీవో ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ చూస్తూ కార్ డ్రైవింగ్

- **వ్యవసాయ బావిలో పడిపోయిన థార్ కారు**
- **కారులో చిక్కుకొని యువకుని మృత్యువాత**



**జగిత్యాల: జూన్ 01(తెలంగాణ వాణి ప్రతినిధి)**

జగిత్యాల మండలం మోర పెల్లి సమీపంలో కారు అదుపు తప్పి వ్యవసాయ బావిలో పడిపోవడంతో జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ నివసిస్తున్న దాసరి అరుణ్ (25) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. అయితే ఈ ప్రమాదంలో మరో ఇద్దరు యువకులు ప్రాణాపాయం నుండి సురక్షితంగా బయటపడ్డారు వాహనం వ్యవసాయ బావిలో పడిపోవడంతో గమనించిన స్థానిక రైతులు ఇద్దరు యువకులను బయటకు తీసిన దాసరి అరుణ్ కారులో చిక్కుకోవడంతో దుర్మరణం పాలయ్యాడు. ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ ను ఫోన్ లో వీక్షిస్తూ డ్రైవ్ చేస్తుండగా కార్ అదుపుతప్పి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడిపోయిందని తెలుస్తోంది. బావిలో చిక్కుకున్న నివేశ్, అశ్విన్ అనే స్థానిక రైతులు యువకులను బయటకు తీశారు. ఘటన రాత్రిపూట జరగడంతో సహాయక చర్యలకు కొంత అసౌకర్యంగా మారిన పోలీసులు ఫైర్ స్టేషన్ సిబ్బంది సహాయక చర్యలను వెంటనే చేపట్టి కారు కారులో చిక్కుకున్న అరుణ్ మృతదేహాన్ని బయటకు తీశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వరి ధాన్యం కొనుగోలును తక్షణమే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, జూన్:01(తెలంగాణ వాణి ప్రతినిధి)**

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ భైంసా మండలం వానల్‌పాడ్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన మొత్తం ధాన్యం, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్లు, ఇంకా పూర్తిచేయాల్సిన కొనుగోలు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. స్థానిక రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రతి గింజ



ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని రైస్ మిల్లును కలెక్టర్ర నిఖీ చేశారు. అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించి, మిల్లు సామర్థ్యం, గోదాములో నిల్వ ఉన్న ధాన్యం, అందుబాటులో ఉన్న స్థలం, హమాలీల లభ్యత తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ర మీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని వరి ధాన్యం విస్తీర్ణం, దిగుబడి, ఇప్పటివరకు జరిగిన కొనుగోళ్ల వివరాలను సమీక్షించారు. మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ జూన్ 01: (తెలంగాణ వాణి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా , ప్రశాంతంగా నిర్వహించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, సోమవారం పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయం (హెడ్‌క్వార్టర్స్)తో పాటు అమరవీరుల స్థూపం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ వేదిక నిర్మాణం,అతిథుల కూర్చునే ఏర్పాట్లు , పార్కింగ్ సదుపాయాలు , భద్రతా చర్యలు , ట్రాఫిక్ నియంత్రణ , తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమం జరిగే ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అమరవీరుల స్థూపాన్ని సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించే కార్యక్రమం గౌరవప్రదంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్థూపం పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత , భద్రత , ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరఫున అన్ని విధాల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. సిపి తో పాటు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , టౌన్ 4 ఎస్.హెచ్.ఓ సతీష్ , నిజామాబాద్ నార్త్ తహసిల్దార్ వి అనిల్ గిరిధర్ అండ్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# అంకిరోనిపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభం**

**అచ్చంపేట, జూన్ 1 (తెలంగాణ వాణి)**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం అంకిరోనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ ప్రారంభోత్సవం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు, డీసీసీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవాలు, భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన పేద, బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు సొంత గృహాలను అందించడమే లక్ష్యమని తెలిపారు. నిజమైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, ఈ భవనాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి



రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, పోషకాహారం అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు. పాఠశాల భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మేధావులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను గౌరవించాలి

- **అవతరణ వేడుకల్లో ప్రత్యేక గ్యాలరీ కేటాయించాలి**
- **నకిలీ సంఘాలపై చర్యలు తీసుకోవాలి**

**కొత్తగూడెం జూన్ 02 (తెలంగాణ వాణి**

) రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక సమీకృత కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జరిగిన ప్రజావాణిలో సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఉద్యమకారుల హామీల అమలులో జాప్యం జరుగుతోందని విమర్శించారు. రెండేళ్లు కాలయాపన చేసిన తర్వాత కేకే కమిటీ పేరుతో నలుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసినా, నెల రోజులు గడుస్తున్నా కమిటీ విధివిధానాలు బహిర్గతం చేయకపోవడం, క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడం విమర్శలకు తావిస్తోందన్నారు. ఆనాడు శ్రీకృష్ణ కమిటీ తెలంగాణలో మారుమూల గ్రామాలు తిరిగి యూపీఏ ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు ఈ కమిటీ కూడా క్షేత్రస్థాయి నివేదిక ఇవ్వాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉద్యమకారుల సంక్షేమ సంఘాల పేరుతో నకిలీ సంఘాలు పుట్టుకొస్తున్నాయని, వారంతట వారే అప్లికేషన్లు తయారు చేసుకుని ఆర్థిక, రాజకీయ స్వార్థం కోసం ఉద్యమకారులతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. బైండోవర్, ప్రివెంటివ్ అరెస్టుల ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌లో ఉద్యమంలో లేనివారిని కూడా చేర్పిస్తామని ధనార్జన ధ్యేయంగా హామీలు ఇవ్వడం ఉద్యమకారుల మనోభావాలు



దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 నుంచి 2026 వరకు అనేక బూటకపు సంఘాలు పుట్టుకొచ్చాయని, వారి మాయ మాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. కేకే కమిటీ ఎవరు పడితే వారు తెచ్చే ఎఫ్ఐఆర్‌లు తీసుకోవద్దని, ఉద్యమకారుల సమాచారం, కార్యక్రమాల వివరాలు డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బోర్డు వద్ద డేటా రూపంలో ఉన్నాయని, దాని ఆధారంగానే గుర్తించాలని సూచించారు. అవసరమైతే ఆనాటి సమైక్య రాష్ట్ర స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా కూడా సమాచారం సేకరించవచ్చని తెలిపారు. నేడు జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉద్యమకారులకు ప్రత్యేక గ్యాలరీ కేటాయించి గుర్తించి గౌరవించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేడుకలకు హాజరయ్యే మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పొనుగోటి సంపత్, రాష్ట్ర, జిల్లా నాయకులు నవతన్, తెలంగాణ సురేష్, తెలంగాణ క్రాంతి, సాంబా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, జూన్:01(తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డి ఆర్ ఓ రాథోడ్ రమేష్, ఎస్ డి సి జల కుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిఆర్ఓ బాధ్యతల స్వీకరణ



**నిర్మల్, జూన్:01(తెలంగాణ వాణి ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా నూతన డిఆర్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన రాథోడ్ రమేష్.

# ప్రజావాణికి 148 ఫిర్యాదులు



**నిజామాబాద్, జూన్ 01 : (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 148 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్‌ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం : ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు : కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పేదల ప్రభుత్వం అని, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం ఆమనగల్ మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 20వేల కోట్ల వ్యయంతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి రెండవ విడతలో మరో 1500 ఇళ్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. అంతక ముందు మున్సిపాలిటీలోని 11, 12వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు తాళ్ల రవీందర్, సంపత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, నాయకులు శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను గౌరవించాలి

- అవతరణ వేడుకల్లో ప్రత్యేక గ్యాలరీ కేటాయించాలి
- నకిలీ సంఘాలపై చర్యలు తీసుకోవాలి



**కొత్తగూడెం జూన్ 02 (తెలంగాణ వాణి)**
రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక సమీకృత కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జరిగిన ప్రజావాణిలో సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఉద్యమకారుల హామీల అమలులో జాప్యం జరుగుతోందని విమర్శించారు. రెండేళ్లు కాలయాపన చేసిన తర్వాత కేకే కమిటీ పేరుతో నలుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసినా, నెల రోజులు గడుస్తున్నా కమిటీ విధివిధానాలు బహిర్గతం చేయకపోవడం, క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడం విమర్శలకు తావిస్తోందన్నారు. ఆనాడు శ్రీకృష్ణ కమిటీ తెలంగాణలో మారుమూల గ్రామాలు తిరిగి యూపీఏ ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు ఈ కమిటీ కూడా క్షేత్రస్థాయి నివేదిక ఇవ్వాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉద్యమకారుల సంక్షేమ సంఘాల పేరుతో నకిలీ సంఘాలు పుట్టుకొస్తున్నాయని, వారంతట వారే అప్లికేషన్లు తయారు చేసుకుని ఆర్థిక, రాజకీయ స్వార్థం కోసం ఉద్యమకారులతో ఆడుకుంటున్నారని ఆరోపించారు. బైండోవర్, ప్రివెంటివ్ అరెస్టుల ఎఫ్ఐఆర్ ఇండెక్స్‌లో ఉద్యమంలో లేనివారిని కూడా చేర్పిస్తామని ధనార్జన ధ్యేయంగా హామీలు ఇవ్వడం ఉద్యమకారుల మనోభావాలు దెబ్బతీయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 నుంచి 2026 వరకు అనేక బూటకపు సంఘాలు పుట్టుకొచ్చాయని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. కేకే కమిటీ ఎవరు పడితే వారు తెచ్చే ఎఫ్ఐఆర్‌లు తీసుకోవద్దని, ఉద్యమకారుల సమాచారం, కార్యక్రమాల వివరాలు డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బోర్డు వద్ద డేటా రూపంలో ఉన్నాయని, దాని ఆధారంగానే గుర్తించాలని సూచించారు. అవసరమైతే ఆనాటి సమైక్య రాష్ట్ర స్పెషల్ బ్రాంచ్, ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా కూడా సమాచారం సేకరించవచ్చని తెలిపారు. నేడు జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో జిల్లా ఉద్యమకారులకు ప్రత్యేక గ్యాలరీ కేటాయించి గుర్తించి గౌరవించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేడుకలకు హాజరయ్యే మంత్రులు, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పొనుగోటి సంపత్, రాష్ట్ర, జిల్లా నాయకులు నవతన్, తెలంగాణ సురేష్, తెలంగాణ క్రాంతి, సాంబా పూర్ణ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరం పరిష్కరించాలి

**కలెక్టర్ చిత్ర మిశ్రా**



**కరీంనగర్:జూన్ 01 (తెలంగాణ వాణి)**
ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్య తనిచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారా నికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.మొత్తం ప్రజావాణికి 188 దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎంఓ అధికారులు పర్య వేక్షిస్తున్నారని.సిబ్బంది నిబంధనలు పాటిస్తూ క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్జీ పరిష్కారానికి కృషి చేయాల ని కలెక్టర్ పేర్కొన్నారు.శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న లోకాయుక్త, ఎన్ హెచ్ఆర్సీ తో పాటు కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవం తం చేయాలి రెడ్ క్రాస్ సేవలను విస్తరిం చేందుకు,వరదలు,విపత్తు లు,ఆపద వేళ బాధితులకు సహాయం అందించేందుకు ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీ లో సభ్యత్వం పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారు లు,సిబ్బంది పాల్గొన్నారు.

## 16 నెలలుగా నివేదిక ఇవ్వని "డిపివో" చీకోటి మదన్ మోహన్

- రాష్ట్ర కమీషనర్ ఆదేశాలు భేఖాతర్
- చర్య కోసం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు



**జగిత్యాల/కోరుట్ల:జూన్ 01 (తెలంగాణ వాణి)**
జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ 16నెలలుగా నివేదిక ఇవ్వక జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజా వాణిలో కోరుట్లకు చెందిన చుక్క గంగారాజం పిర్యాదు చేశారు. 2025 సెప్టెంబర్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ జారీ చేసిన ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారి భే ఖాతర్చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కోరుట్ల మండలంలోని అయి లాపూర్ పంచాయతీ కార్యదర్శిపై 2025 మార్చి 3న జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కోరుట్ల ఎంపివో విచారణ అనంతరం పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సంజాయిషీ స్వీకరించిన డిపివో చట్టపరమైన చర్యకై జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించాల్సి ఉంది. కానీ జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ నేటి వరకూ ఎలాంటి నివేదిక సమర్పించ కాలయాపన చేస్తున్నారని చుక్క గంగారాజం తెలిపారు. అనేక మార్లు పిర్యాదులు చేస్తూ ప్రత్యక్షంగా డిపోవో ను కలిసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిపివో చేస్తున్న కాలయాపనపై తనకు పలు అనుమానాలు కలుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కు సోమవారం ఇచ్చిన పిర్యాదులో చుక్క గంగారాజం పేర్కొన్నారు.

# చౌటుప్పల్ లో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు అందజేత
- అమ్మానాన్న అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**చౌటుప్పల్, జూన్ 1(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
చౌటుప్పల్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ పుణ్య లింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్





ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మానాన్న అనాథాశ్రమంలో కేక్ కట్ చేసి 600 మంది అభాగ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాజ్ గోపాల్ రెడ్డి దంపతులు హాజరై వారి చేత కేకు కట్ చేయించారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ



కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు పాశం సంజయ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, కౌన్సిలర్లు మరియు సర్పంచ్ లు, జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేరళ్లపల్లి మాజీ సర్పంచ్ ఖలీల్ డబ్బులు వసుల్

- వెంచర్ యాజమాన్యం ఆవేదన
- క్రీడ ప్రాంగణం ఎక్కడ ??
- గ్రామపంచాయతీ కార్యాలయంలో వేడివేడి చర్చలు

**బాలానగర్:జూన్ 01(తెలంగాణ వాణి ప్రతినిది )**
బాలానగర్ మండలంలోని నేరళ్లపల్లి గ్రామంలో వెంచర్ పనుల అంశం రాజకీయ రంగు పులుముకోవడంతో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో చర్చలు ఉద్రిక్తంగా సాగాయి. రెండు రోజుల క్రితం ఓ వెంచర్‌లో జరుగుతున్న పనులను కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు యువకులు అడ్డుకున్నారు. వెంచర్ యజమాని గతంలో గ్రామంలో శివాలయం నిర్మిస్తానని హామీ ఇచ్చారని, ఆ హామీ ఇప్పటివరకు నెరవేర్చకపోవడంతో పనులను నిలిపివేశామని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం వెంచర్ యజమాని సుభాష్‌తో గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అయితే తాను శివాలయం నిర్మిస్తానని



ఎవరికి ఎలాంటి హామీ ఇవ్వలేదని సమావేశంలో అందరి ముందు స్పష్టం చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్ ఖలీల్ అక్రమాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. గ్రామ క్రీడా ప్రాంగణాన్ని ప్రైవేటు వ్యక్తులకు విక్రయించారని



విమర్శలు గుప్పించారు.అయితే చివరికి వెంచర్ యజమాని సుభాషన్ స్పందిస్తూ.. వివాదాలకు దూరంగా ఉండాలని కోరారు. నేరళ్లపల్లి గ్రామ అభివృద్ధికి రానున్న మూడు నెల్లో తనకు సాధ్యమైనంత సహాయం అందిస్తానని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

# తెలంగాణ ప్రభుత్వ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'

**తంగేడువనంలో పర్యావరణ థీమ్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహణ**

**చౌటుప్పల్, జూన్ 1 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా తంగేడువనం అర్బన్ పార్క్ నందు పర్యావరణం థీమ్ కింద ప్రత్యేక కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అడవుల సంరక్షణ, పర్యావరణ సమతుల్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడమే లక్ష్యంగా అటవీ శాఖ ఈ కార్యక్రమాలను చేపట్టింది.
ఈ 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా పార్కులో నిర్వ హించిన ముఖ్యమైన కార్యక్రమాలు అటవీ అవగాహన మరియు ర్యాలీ అడవుల ప్రాముఖ్యతను, పచ్చదనం వల్ల కలిగే ప్రయో జనాలను వివరిస్తూ అధికారులు, సిబ్బంది, విజిటర్స్ కలిసి భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు.

**మొక్కల పంపిణీ**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా పార్కుకు వచ్చిన సందర్శకులకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.
ప్లాస్టిక్ రహిత తంగేడువనం (కలెక్షన్ ఆఫ్ ప్లాస్టిక్) పార్కు ప్రాంగణంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. సిబ్బంది, సందర్శకులు కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, పర్యావరణాన్ని కాపాడతామని ప్రతిజ్ఞ చేశారు. "ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల ప్రగతి ప్రణాళికలో పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలకమైనది. ప్రతి పౌరుడు భాగస్వామి అయినప్పుడే పచ్చని తెలంగాణ సాధ్యమవుతుంది.
ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు రెగ్యా నాయక్, రవి, రాజశేఖర్, ప్రశాంతి, స్వాతి గారితో పాటు ఇతర అటవీ శాఖ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విజిటర్స్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





## ప్రజా సమస్యల పరిష్కారంలో మరో ముందడుగు - ఉస్మాన్‌నగర్ రోడ్డు పరిశీలించిన అధికారులు

**తెల్లాపూర్ జూన్ 1 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఉస్మాన్‌నగర్ కామిని కుంట ప్రాంతం నుంచి ఇండస్ క్రెస్ట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి మేడంను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉస్మాన్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ అంతగిరిపల్లె ఉమేశ్వర్ గారు, దోకూరి రవీందర్ రెడ్డి గారు, అంతగిరిపల్లె ప్రేమ్ కుమార్ గారు, కుమ్మరి రాజు గారు, కుమ్మరి శ్రీశైలం గారు మరియు బి-మ్యాక్ వాసి నాగార్జున రాజు గారు కలిసి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను డీసీ దృష్టికి తీసుకెళ్లారు.వినతి పత్రం అందుకున్న అంతరం సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రతిపాదిత రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఉస్మాన్‌నగర్ ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలగిపోతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, ఉస్మాన్‌నగర్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



## మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఆర్డిఓకు వినతి పత్రం

**హుస్నాబాద్ జూన్ 01 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణానికి బల్లు సంపత్ పట్టణంలోని ఇంటింటికి తిరుగుతూ పాలు డెలివరీ చేస్తూ జీవనం సాగించేవాడు. రోజువారి లాగానే పాలు డెలివరీ చేసి ఇంటికి వచ్చిన సంపత్ ఒక్కసారిగా శరీరంలో ఎలాగో అవుతుందని ఇంట్లో కుటుంబ సభ్యులకు తెలియపరచగా వెంటనే హుస్నాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్ష చేసి మృతి చెందినట్లు తెలిపారు. ఇంటికి పెద్ద దిక్కు అయిన సంపత్ మృతి చెందడంతో కుటుంబం ఇబ్బందులకు గురికావడంతో మృతుడు సంపత్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ హుస్నాబాద్ ఆర్డిఓ కు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధులు సుద్దాల చంద్రయ్య,ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బిఆర్ఎస్ మేకల వికాస్ యాదవ్, ఐలేని గాల్ రెడ్డి, గొర్ల వీరన్న తదితరులు వినతిపత్రం అందజేశారు.



## యువకుడికి కత్తి పోట్లు

**ధర్మారం :జూన్ 01(తెలంగాణ వాణి )**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన ఓ యువకుడ్ని పథకం ప్రకారం కత్తితో పొడిచి గాయపరిచిన సంఘటన అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన నలిమెల నరేందర్ రెడ్డి గత కొంతకాలంగా ధర్మారం పోలీస్ స్టేషన్ ముందు జిరాక్స్ సెంటర్ ఆన్లైన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. సోమవారం సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో పెద్దపెల్లి ప్రాంతానికి చెందిన మన్నె రాజశేఖర్, బొజ్జ నరేష్ లిద్దరు కలిసి ఒక పథకం ప్రకారం నలిమెల రవీందర్ రెడ్డి అనే యువకుడి పై అనుమానం పెంచుకొని అతన్ని ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో రాజశేఖర్ కత్తితో నరేందర్ రెడ్డి తలపై ముక్కుపై దాడి చేయగా నరేందర్ రెడ్డి తలపై ముక్కుపై రక్త గాయాలైనాయి. దాడి చేసిన వ్యక్తులు అక్కడినుండి పారిపోయారు. గాయపడ్డ నరేందర్ రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. పథకం ప్రకారం తన భర్తను చంపాలనే ఉద్దేశంతోనే కత్తితో దాడి చేశారని నరేందర్ రెడ్డి భార్య లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజశేఖర్,నరేష్ ల పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.





## మందమర్రి ఏరియాలో ఘనంగా భద్రత అవగా హన వారోత్సవాలు

**మందమర్రి జూన్ 01 (తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి ఏరియాలో ప్రత్యేక భద్రతా అవగాహ న వారోత్సవాలను సోమ వారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా కేకేఓసీపీ లో కార్మికులకు జీఎం ఎన్. రాధాకృష్ణ అవగాహన కల్పించారు.ప్రతి ఉద్యోగి సంస్థ నిర్దే శించిన భద్రతా నిబంధ నలను, సేఫ్టీ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను తప్పని సరిగా పాటించాలని సూచించారు.పని ప్రదేశంలో నిరంతరం అప్రమత్తంగా ఉండడం, వ్యక్తిగత రక్షణ పరికరా లను సంపూర్ణంగా విని యోగించడం,భారీ యంత్రాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు పాటించ డం ద్వారా ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని అన్నారు.భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయు తమైన వైఖరిని కలిగి ఉండాలని, సింగరేణిలో సురక్షితమైన పని వాతా వరణాన్ని ఏర్పాటు చేయ డానికి ప్రతి ఉద్యోగి భాగ స్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రాజెక్ట్ ఆఫీసర్ రాంబాబు, మేనేజర్ రామరాజు, ఇంచార్జి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ పైడయ్య, ఎక్స్‌ప్రెస్‌వే జీఎం దినేష్ చౌదరి పెద్ద సంఖ్యలో సింగరేణి అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

- పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇండ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు







**నాగిరెడ్డి పేట మండలం జూన్ 1:( తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని మాల్తుమ్మెద , గోలి లింగాల , గోపాల్పేట్, తాండూర్ గ్రామాలలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం సోమవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా గృహప్రవేశం చేశారు . ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ...... పేదలకు అభివృద్ధి లక్ష్యంగ కాంగ్రెస్ పార్టీ , ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని కొనియాడారు . ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సంతోషాన్ని చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ గొప్పతనం తెలుస్తుంది అన్నారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్రావు చాలా కృషితో పట్టుదలతో నా నియోజకవర్గ ప్రజల క్షేమం నా ధైర్యంగా భావించి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య, సర్పంచ్ కాపురం అధ్యక్షుడు మురళీమోహన్ గౌడ్ , గోపాల్పేట సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్ , గోలి లింగాల సర్పంచ్ , పలు గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు .

## సంతానం పేరుతో మోసం

## ముగ్గురి పై కేసు నమోదు.

**ఇబ్రహీంపట్నం జూన్ 1 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీపులో జరిగిన సంఘటన పై ఫిర్యాదు చేయగా ఎస్సై నవీన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండలం కోనసముందర్ గ్రామానికి చెందిన జంగిటి భార్గవి భర్త రాజేశ్వర్ ఏడు సంవత్సరాల క్రితం రాజేశ్వర్ తో పెళ్లి అవ్వగా వారికి ఇప్పటివరకు సంతానం కలగలేదు,సంతానం గురించి భార్గవి ఆమె భర్త రాజేశ్వర్లు తరచూ మెట్ పల్లిలోని హాస్పిటల్ కి వచ్చి చూపిచ్చుకునే క్రమంలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీ పూర్ గ్రామానికి చెందిన కిరణ్,అఖిల్ అనువారు ఆమె భర్త రాజేశ్వర్ కి పరిచయమైనరని వారికి పిల్లలు లేరనే విషయం తెలిసి భార్గవి భర్త రాజేశ్వర్ తో వారి భర్తీపూర్ గ్రామంలో సొంటి మోహన్ అనే బాబా ఉన్నాడని మేము అతని అనుచరులం అని చెప్పి బాబా చేత సంతానం కొరకు పూజలు చేయిస్తే మీకు సంతానం కలుగుతుందని వారికి చెప్పగా రాజేశ్వర్ అనునతను వారి మాటలు నమ్మి భర్తీ పూర్ గ్రామంలోని మోహన్ బాబాను కలవగా అతను వీరికి సంతానం కలగడానికి పూజ చేస్తానని పూజ సామాగ్రి కొరకు 50 వేలు ఖర్చు అవుతుందని చెప్పగా అందులో వీరు 40,000 ఇచ్చినట్లు దానికి అతని అనుచరులు అయిన కిరణ్,అఖిల్ లను తీసుకొని మోహన్ బాబా ఊర్లోకి వెళ్లి వారి ఇంట్లో సంతానం కోసం పూజ చేసినాడు.మోహన్ బాబా సంతానం కలుగుతుందని నమ్మించి భర్తీపూర్ గ్రామానికి బోలేనాథ్ కర్బల దేవాలయానికి రమ్మనగా మేము వెళ్ళినాము ఆ తర్వాత కొన్ని రోజులకు మోహన్ బాబా మమ్మల్ని ఒక లక్ష రూపాయలు డిమాండ్ చేయగా మా దగ్గర అంత డబ్బు లేదని 40,116/- రూపాయలు నగదు రూపేనా బాబా అనుచరులు అయిన కిరణ్,అఖిల్ అను వ్యక్తులకు ఇచ్చినాము కానీ పూజ జరిగి సంవత్సరం గడిచిన మాకు సంతానం కలగలేదని బాబాను అతని అనుచరులు అఖిల్,కిరణ్ లను మా డబ్బులు మాకు ఇవ్వమని అడగగా మమ్మల్ని (నన్ను,నా భర్తను)చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదురాలు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా పైన తెలిపిన భర్తీ పూర్ గ్రామానికి చెందిన మోహన్ బాబా,కిరణ్ అఖిల్ అను వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు 'మేజిక్ రాజా'కు ఆహ్వానం.

**పెద్దపల్లి జూన్ 1(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**



పెద్దపల్లి జిల్లా రామగుండం గోదావరిఖని స్థానిక ప్రముఖ ఇంద్రజాలికుడు, కవి, కళాకారుడు, వ్యాఖ్యాత, వెంట్రిలాక్విస్ట్, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాకు 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల నుంచి ప్రత్యేక ఆహ్వానం అందింది. చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో జూన్ 6, 7 తేదీల్లో ఈ మహాసభలు జరుగనున్నాయి. తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, సాంప్రదాయాలు, కళలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పే అక్షర మహోత్సవంగా ఈ సభలు రూపుదిద్దుకుంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ మహాసభల్లో దేశ, విదేశాల నుండి సాహిత్య, సాంస్కృతిక రంగాలకు చెందిన ప్రముఖులు, భాషాభిమానులు పాల్గొననున్నారని, తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహోత్సవంగా ఇది అవతరించనుందని పేర్కొన్నారు. గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ వేదికగా అత్యంత వైభవంగా జరగనున్న ఈ మహాసభల్లో కవితా పఠనం, ఇంద్రజాలం, మిమిక్రీ, వెంట్రిలాక్విజం ప్రదర్శనల విభాగాల్లో పాల్గొనాలని నిర్వాహకులు, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రణాళికా అధికారి డా. టి.పార్థసారథి మేజిక్ రాజాను ఆహ్వానించారు. ఈ మేరకు రాజాకు డిజిటల్ ఆహ్వాన పత్రిక పంపించారు.

## ఇంట్లో గొడవలతోనే కవిత పార్టీ: గుట్టు బయటపెట్టిన రామచంద్ర నాయక్

మోటర్లకు మీటర్లు పెడతారని బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని, రైతు డిస్కంపై హరీష్ రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ విప్, రామచంద్ర నాయక్ మండిపడ్డారు. సోమవారం సీఎల్పీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌కు కేటీఆర్, హరీశ్ రావులు సమాధానం చెప్పడం లేదని, బీఆర్ఎస్ హయాంలో అత్యధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి డిస్కంలను 80 వేల కోట్ల నష్టాల పాలు చేశారని రామచంద్ర నాయక్ ఆరోపించారు.బీఆర్ఎస్ హయాంలో సబ్ స్టేషన్‌లలో లాగ్ బుక్స్‌ను దాచి పెట్టారని, రైతులకు ఏ మాత్రం సహకారం అందించకుండా వదిలేసిన ప్రభుత్వం కేసీఆర్‌దని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్ హాయాంలో రైతు బంధు తప్ప ఏమీ ఇవ్వలేదని, తమ ప్రభుత్వం రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తోందని రామచంద్ర నాయక్ తెలిపారు. వరి వేస్తే ఉరి అని ఆనాటి పాలకులు అంటే, దేశంలోనే వరిని అత్యధికంగా తెలంగాణ రైతులు పండిస్తున్నారన్నారన్నారు. ఉచిత విద్యుత్తు పేటెంట్ కాంగ్రెస్ పార్టీ దని, రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు బీఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారాన్ని పార్టీ శ్రేణులు తిప్పి కొట్టాలని రామచంద్ర నాయక్ పిలుపు ఇచ్చారు. ఒక తరాన్ని నిర్వీర్యం చేసింది కేసీఆర్ అని, ఉద్యోగులకు 20 వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేని సన్నాసులని ఆయన మండిపడ్డారు. కవిత ఇమేజ్ కోసం నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ పార్టీ అకౌంట్‌లో ఉన్న రూ. 1200 కోట్ల కోసం కవిత ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు.

# పేదల గృహ కలలను నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం

- ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం.
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**పెద్దపల్లి: జూన్, 1 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని బసంత్‌నగర్, పాలకుర్తి, కొత్తపల్లి, రామారావుపల్లి, గోలివాడ గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో సోమవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు గౌరవప్రదమైన జీవనం గడపడానికి ఇలాంటి సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ద్వారా అనేక కుటుంబాలు శాశ్వత నివాస సౌకర్యాన్ని పొందుతున్నాయని, భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం కోసం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ చంద్రారెడ్డి, అంతర్గాం మండల అధ్యక్షుడు హనుమాన్ రెడ్డి, పూదరి సత్తయ్య గౌడ్, పెండ్యాల మహేష్,ఉప సర్పంచ్,



బొడ్డు ఉమారాణి,ఆవుల గోపాల్ యాదవ్, సత్యం,సింగం కిరణ్ ,వెంకట్ రెడ్డి,వార్డు సభ్యుడు సంకరి అనిల్ యాదవ్, గాధం కుమార్, ఎండి జలీల్, కొత్తకొండ సంతోష్ , ఎండి దస్తగిరి, బొడ్డు,రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామవరంలో డిస్పెన్సరీ యధావిధిగా నడిపించాలి

- పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలి
- ప్రధాన వైద్యశాల ముఖ్యవైద్యాధికారి కి వినతిపత్రం అందచేసిన ఎఐటియుసి నాయకులు

**కొత్తగూడెం సింగరేణి జూన్ 01 (తెలంగాణ వాణి)**
రామవరంలోగల సింగరేణి డిస్పెన్సరీ మూసివేతను యాజమాన్యం తక్షణమే విరమించుకోవాలని, డిస్పెన్సరీని పునరుద్ధరించాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి ప్రధాన వైద్యశాల ముఖ్య వైద్యాధికారి (సిఎంఓ) కిరణ్ రాజ్ కు ఎఐటియుసి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ మాట్లడుతూ రామవరం ప్రాంతంలో నివసిస్తున్న వందలాది మంది సింగరేణి కార్మికులు, మాజీ కార్మికులు, వారి కుటుంబాలతో పాటు కాంట్రాక్టు కార్మికులకు ఈ వైద్యశాల ఎంతో కాలంగా వైద్య సేవలు అందిస్తోందని వివరించారు. అలాంటి ఈ డిస్పెన్సరీలో కొత్త వైద్యుల నియామకం చేపట్టి,సరైన స్టాఫ్ నియమించి కార్మికులకు



మందులు ఇచ్చేలా చూడాలని కోరారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగి పదవీ విరమణ పొందడంతో, కొత్తవారిని నియమించకుండా డిస్పెన్సరీకి ఏకంగా సీల్ చేయడం సరైంది కాదని వ్యాఖ్యానించారు .ఈ డిస్పెన్సరీని మూసివేయడం వల్ల స్థానిక కార్మిక కుటుంబాలు చిన్నపాటి వైద్య సేవలకు సైతం సుదూర ప్రాంతంలోని ప్రధాన వైద్యశాలకు వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది వారికి ఆర్థికంగా, శారీరకంగా తీవ్ర భారంగా మారుతుందని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం వైద్యులను, సిబ్బందిని నియమించి రామవరం డిస్పెన్సరినీ యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన (సిఎంఓ) కిరణ్ రాజ్ డిస్పెన్సరీ భవనం పునర్నిర్మాణం చేసి త్వరితగతిన సమస్యను పరిష్కరించి రామవరం డిస్పెన్సరీ లో డాక్టర్ ను, స్టాఫ్ ను నియమించి పునరుద్ధించేల చేస్తామని హామీ ఇచ్చారు.కావున కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, రామవరం డిస్పెన్సరీ ఏరియా అధీనంలో ఉందని కాబట్టి డిస్పెన్సరీ భవనాన్ని పునర్నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, సహాయ కార్యదర్శులు గట్టయ్య, రాము, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, పిట్ కార్యదర్శిలు అనంతలక్ష్మి, మధు కృష్ణ, కమల్, ఆఫీస్ బ్యారర్స్ నాగయ్య, కద్రు రమేష్, సీనియర్ నాయకులు మద్రి గోపి, లక్ష్మీనారాయణ, మండల రాజేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అండగా బాన్సువాడ చేయూత గ్రూపు సేవా కార్యక్రమం

**ఎల్లారెడ్డి, జూన్ 01 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బాన్సువాడ చేయూత గ్రూపు ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామ సమీపంలోని శ్రీ లాలన వృద్ధాశ్రమంలో అనాథ వృద్ధుల కోసం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో నివసిస్తున్న సుమారు 50 మంది వయోవృద్ధులకు గ్రూపు సభ్యులు తీపి పదార్థాలు వడ్డించి, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రతి ఒక్కరికీ టవెల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధులతో ముచ్చటించిన సభ్యులు వారి జీవన పరిస్థితులు, ఆరోగ్య స్థితి, మౌలిక సదుపాయాలు, ఆధ్యాత్మిక జీవనం తదితర అంశాలపై ఆరా తీశారు. ఆశ్రమ



నిర్వహణలో భాగంగా కొనసాగుతున్న గోశాలకు చేయూత గ్రూపు తరపున రూ.1,011 విరాళాన్ని అందించినట్లు గ్రూపు వ్యవస్థాపకులు నందల శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు నందల శంకర్ దంపతులు, బెతి సాయిలు దంపతులు, ఆర్మూర్‌కు చెందిన చాటి రాకేశ్, కోటగిరి మండలం కొత్తపల్లికి చెందిన పుప్పాల రవి, బాన్సువాడకు చెందిన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం ఏడుగురు గౌరవ సభ్యులు కలిసి మే నెల వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన శ్రీ లాలన వృద్ధాశ్రమ యాజమాన్యం, నిర్వాహకులు, సిబ్బంది, ప్రత్యక్షంగా పాల్గొన్న చేయూత సభ్యులు, దాతలు, గ్రూపు సభ్యులందరికీ నందల శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గంలో సరికొత్త రికార్డు

**ఒకే రోజు 700కు పైగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు**

**ఎల్లారెడ్డి జూన్ 01 (తెలంగాణ వాణి)**
ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తూ, ఒకే రోజు నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 700కు పైగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రామారెడ్డి మండలం గిద్ద గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మొగుళ్ల బాలమణి శివరామ్‌గౌడ్, ఆవుసుల పురుషోత్తం, లక్ష్మి సత్యనారాయణ వారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, "ఎల్లారెడ్డి నియోజకవర్గ చరిత్రలో ఈరోజు ఒక ప్రత్యేకమైన రోజు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వందలాది కుటుంబాలు కొత్త ఇంట్లో అడుగుపెడుతున్నాయి. ఒకే రోజు 700కు పైగా గృహప్రవేశాలు జరగడం నియోజకవర్గానికి గర్వకారణం" అని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవితం అందించాలనే లక్ష్యంతో



కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి అందేలా నిరంతరం కృషి కొనసాగిస్తామని తెలిపారు. కొత్త ఇంట్లో అడుగుపెట్టిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, జీవితకాల కలను నిజం చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల



సమస్యలను అర్థం చేసుకుంటూ ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తున్న నాయకుడిగా ఎమ్మెల్యే గుర్తింపు పొందుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పచ్చదనానికి పెద్దపీట

**24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు**

**తెల్లాపూర్ జూన్ 01 (తెలంగాణ వాణి)**
రామచంద్రాపురం నియోజకవర్గంలోని అమీన్‌పూర్, పటాన్‌చెరు సర్కిళ్ల పరిధిలో ఉన్న 24 పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేసినట్లు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) తెలిపారు. ప్రతి పార్కును ప్రజలకు ఆహ్లాదకరంగా, ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. సోమవారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్‌రూమ్ ఫేజ్-2 కాలనీ పార్కు, హుడా కాలనీ పార్కు-2లలో రూ.1.40 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణాలు, గ్రామాల్లో నూతన పార్కుల ఏర్పాటు ద్వారా ప్రజల ఆరోగ్యం, ఆహ్లాదానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. పార్కులు పచ్చదనాన్ని పెంపొందించడమే కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణంలో నడక, వ్యాయామం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తాయని తెలిపారు. పార్కుల అభివృద్ధి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు పార్కులను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం తహసీల్దార్ సరస్వతి, పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఈఈ సురేష్, తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, బి ర్ స్ తెల్లాపూర్ నాయకులు అంతగిరిపల్లె ఉమేష్, డీఈ కృష్ణవేణి, యూబీడీ మేనేజర్ విక్రమ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, మల్లారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
























Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com